సంపుటి 20 సంచిక 81 ఏప్రియల్ 2015

*పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి*



# Vahini

Newsletter of Telugu Association Inc., Sydney published in

***Telugu***,

the second largest language spoken in India

## విషయ సూచిక

తొలిపలుకు – శ్రీదేవి సోమంచి ........................................................................................................ 3

ప్రెసిడెంట్ నోట్ – శివ పెద్దిభొట్ల ........................................................................................................ 4

**శీర్షికలు**

సీనియర్స్ – జయ రవిచంద్రమూర్తి ........................................................................................................ 5

షష్టి పూర్తి లేదా ఉగ్రరధ శాంతి – శ్రీ నేతి శివరామ కృష్ణ శాస్త్రి ........................................................................ 9

**కథానికలు**

అరుణోదయం – సోమంచి పద్మావతి శర్మ ........................................................................................ 11

**ఆధ్యాత్మికం**

భగవంతుడు భావప్రియుడు – సుకన్య మూర్తి ఇమ్మడి........................................................................14

దశమహావిద్యలు – శ్రీ దివాకర్ల సీతారామశర్మ ........................................................................16

**కళలు**

కూచిపూడి నాట్యం – వెంకట రమణ కరణం C........................................................................21

**లాంగ్వేజ్**

సంస్కృతం నేర్చుకుందాం – నాగజ్యోతి లొల్ల ........................................................................ 24

** వాహిని పాఠకులకు ఈస్టర్ వేడుకల శుభాకాంక్షలు **

** ఏప్రియల్ 3 నుండి ఏప్రియల్ 6 ,2015**

మరియు ఈ క్రింద ప్రత్యేక దినముల శుభాకాంక్షలు

02 మహావీర్ జయంతి

03 ఈస్టర్ ఫ్రైడే

05 ఈస్టర్

14 అంబేద్కర్ జయంతి

23 శంకరాచార్య జయంతి

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, శ్రీదేవి సోమంచిని vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

# వాహిని

తెలుగు అసోసియేషన్ ఇంక్. సిడ్నీ, మాస పత్రిక

PO Box 1382 Parramatta NSW 2124, Australia

email: vahini@sydneytelugu.org

**ఎడిటర్** **శ్రీదేవి సోమంచి**

**అసోసియేట్ ఎడిటర్** **నాగజ్యోతి లొల్ల**

**వెబ్ పబ్లిషర్** **ప్రియ జూలూరు**


# తొలిపలుకు

## వాహిని పాఠకులకు ఈస్టర్ శుభాకాంక్షలు!

రోమన్ సైనికుల చేతుల్లో శిలువ చేయబడి మరణించిన యేసు క్రీస్తు యొక్క పునర్జీవానికి జ్ఞాపకంగా ఈస్టర్ వేడుకలు జరుపుకుంటారు. ఇది క్రైస్తవ క్యాలెండర్లో అత్యంత ముఖ్యమైన వేడుక. ఈస్టర్ ఫ్రైడే నాడు ఏసును క్రాస్ పైన శిలువ చేసారు. రోమన్ సైనికులు ఏసు మరణాంతరం ఆయన దేహాన్ని శిలువ పైనుంచి తొలగించి ఒక గుహలో సమాధి చేసి పెద్ద రాయితో ఆ గుహను మూసివేసారు. ఈస్టర్ సండే నాడు కొంత మంది స్త్రీలు ఏసు యొక్క సమాధిని సందర్శించుటకై గుహ దగ్గరికి వెళ్ళగా, గుహ యొక్క ప్రవేశంలో పెట్టిన పెద్ద రాయి తరలించబడినట్లు కనుగొన్నారు. మరియు ఏసు యొక్క సమాధి ఖాళీగా ఉండుటయు గమనించారు. ఆ తరువాత కొద్ది రోజులు ఏసు పలువురుకి పలుచోట్ల కనబడినట్లుగా చెపుతారు. ఏసు యొక్క అనుచరులు, ఏసును ఆయన మరణాంతరం సమాధినుండి దేవుడే వెలుపలకి తీసుకువచ్చినట్లుగా , ఏసును దేవుడి బిడ్డగాను నమ్ముతారు.

కొన్ని ప్రాంతాల క్రైస్తవులు, 'ఈస్టర్'కు ముందుగా వచ్చే 'లెంట్ సీజన్లో' 40 రోజులు పశ్చాత్తాప, క్రమశిక్షణ మరియు ఉపవాస దినాలుగా పాటిస్తారు. ఈస్టర్ వేడుకలు పలు ప్రాంతాలలో పలురకాల కార్యక్రమాలతో జరుపుకుంటారు. ఉదాహరణకి: 'ఈస్టర్ బన్నీ' 'ఈస్టర్ ఎగ్స్' 'ఈస్టర్ కార్డ్స్' ఈస్టర్ పెరేడ్' మొదలగునవి. అత్యంత విస్తృతమైన 'ఈస్టర్ ఎగ్స్' సంప్రదాయం తూర్పుయూరప్ లో ఉద్భవించినట్టుగా కనిపిస్తోంది. పోలాండ్ మరియు యుక్రెయిన్లో, 'ఎగ్స్'కు తరచుగా వెండి మరియు బంగారంరంగు వేసేవారు. పైసాంకి 'ఎగ్స్' వ్రాతకు మరియు డిజైన్లుకి అనుకూలంగా జాగ్రత్తగా 'ఎగ్స్' మీద మైనపు నమూనాలు రూపొందించేవారు. మైనపు నమూనాలపై పలురంగులతో డై చేసి రంగులని సంరక్షించేందుకు తిరిగి 'ఎగ్స్' పై మరల మైనము తొడుగు వేసి వేడి చేసేవారు. రంగురంగుల మరియు చారాల నమూనాలతో ఈ విధముగా ఈస్టర్ 'ఎగ్స్' తయారు చేసేవారు. ఈస్టర్ బన్నీ కుందేళ్లు దీర్ఘకాలముగా సంతానోత్పత్తికి చిహ్నలుగా నిలిచాయి. ఈస్టర్ సాంప్రదాయాలలో కుందేళ్ళను చేర్చడం జర్మనీనందు పుట్టినదిగా కనిపిస్తున్నది. అమెరికాకు వలస వచ్చిన జర్మని ముఖ్యంగా పెన్సిల్వేనియా వలసదారులు ఈ సాంప్రదాయంని మరింతగా విస్తరించారు.


`ఈస్టర్ కార్డ్స్` సంప్రదాయం, విక్టోరియన్ ఇంగ్లాండ్ నుంచి వచ్చినట్లుగా అగుపిస్తున్నది. అమెరికన్ గ్రీటింగ్స్ ప్రకారం, ఈస్టర్ ఇప్పుడు క్రిస్మస్, వాలెంటైన్స్ డే, మరియు మదర్స్ డే తరువాత, అత్యంత ప్రాచుర్యం పొందిన నాలుగవ సెలవు దినముగా పరిగణింపబడుతోంది. మధ్యయుగ యూరోప్ లో ఈస్టర్ 'మాస్' తరువాత, చర్చికి 'క్రుసిఫిక్స్' లేదా 'ఈస్టర్ కొవ్వొత్తితో నడిచేవారు. రంగురంగులతో కూడిన పెద్ద టోపీలను అలంకరించుకొని పాల్గొనడం ఈస్టర్ పెరేడ్ లో ఒక భాగంగా మారింది.

\- **శ్రీదేవి సోమంచి**

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శివ శంకర్ పెద్దిభొట్ల
0430 190 012


వైస్ ప్రెసిడెంట్: శ్రీనివసరావు కుచి 0413 362 797


సెక్రెటరీ: ప్రాణ్ జూలూరు
0424 168 319


ట్రేసరర్: కృష్ణమూర్తి తూప్రాన్
0422 343 189


శ్రీనివాస్ పిల్లమర్రి
కమిటీ మెంబర్ - 0410 756


రాంబాబు మట్టా
కమిటీ మెంబర్ - 0435 398


నాగేశ్వరరావు గుర్రం
కమిటీ మెంబర్ - 04 25 213


### సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి - 0430 002 130


వాహిని ఎడిటర్: శ్రీదేవి సోమంచి - 0408 114 678



తెలుగు స్కూల్ కోఆర్డినేటర్ మల్లిక్ రాచకొండ- 0402 169


వనిత మండలి కోఆర్డినేటర్ శోబ పెన్నలకంటి 02 8901


వెబ్ మాస్టర్ : ప్రియ జూలూరు
0403 110 772


### UIA మెంబర్స్


గోపాలక్రిష్ణ గటిగంటి


హేమంత్ గంగు

### ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు



# PRESIDENT NOTE

Dear Respected Community Member,

Best Easter wishes to all of you!

I have been talking about STA's Ugadhi event for the last couple of months and it is now happening on 5th April evening at 04:30PM sharp on Easter Sunday at Bahai centre, Silverwater with complimentary dinner. I humbly request you all : "Please attend the event, in turn support the STA and enjoy the event".

I assure you that this is going to be a very fun filled, entertaining and Musical evening. Please do attend! Don't miss it! We have invited a troupe o f13 overseas artists that includes a group of ten Professional Kuchipudi dancers and a famous female playback singer Kousalya, male singer Krishna Chaitanya and very well known programme presenter on MAA TV, Mrudula as our Ugadi Programme anchor. This is one good programme we all must not miss and watch. I am really looking forward for the fun we are going to have on that day. Please remember, there will be a free delicious dinner served during the course of the programme.

Please join in force and support the community events and inspire us to do them in a big way.

We will also be looking forward to organising yet another time 'Australia's Biggest Morning Tea' to raise funds for Cancer Council, Australia. We are planning organise this in the month of May. We have already registered our event with Cancer Council Australia. The details will follow soon.

Once again, I reiterate that this organisation belongs to every Telugu community member. We all should be proud of this organisation. Please extend your kind support to EC and I firmly believe that our team will produce constructive work that will benefit the Telugu Community.

Thanking you all for being pillars of strength to Telugu Association and staying together through thick and thin.

Sincerely,

Siva Sankar Peddibhotla

President - Telugu Association Inc. Sydney

# సీనియర్స్

*రచన: జయ రవిచంద్రమూర్తి (J.P)*

అసలు ఈ సీనియర్స్ అంటే ఎవరు? మనకన్న పెద్దవారిని సాధారణంగా సీనియర్స్ అంటాము. మన భారతదేశంలో మనకు సీనియర్ సిటిజన్లు అనగానే గుర్తుకు వచ్చేది పెద్దవాళ్ళు. సాధారణంగా 'ఉద్యోగ విరమణ" అయిన తరువాతకాని, 60 ఏళ్ళు పూర్తి అయిన వారిని గాని "సీనియర్స్" అని పిలవటానికి అర్హత ఉంది. ఇక రిటైరు అయిన తరువాత కూడా ప్రతి వ్యక్తి తనకు ఉన్న అవకాశాలు, ఆరోగ్య పరిస్థితిని, అవసరాన్ని బట్టికూడా తిరిగి ఉద్యోగము చేయట చాలా సహజము అయిపోయింది. అయితే వారి పిల్లలు పెద్దవారు అయిపోయి వారివారి అవసరాలను బట్టి వేరే గూటికి చేరటము జరుగుతోంది. మరి అప్పుడు మొదలు అవుతుంది జీవితంలో మరొక అధ్యాయము ప్రతి తల్లి, తండ్రికి. వారికి వారి పిల్లలతో కాలము గడపాలని ఉంటుంది కానీ పిల్లలకు వారివారి వత్తిడులతో సమయము చిక్కదు. అలా అని వారిని తప్పుపట్టలేము. ప్రతి వ్యక్తి ఆ తరుణములో అలా ప్రవర్తించిన వారే కాబట్టి అర్ధము చేసుకోగలము. ఇటువంటి తరుణములో - చాలా మంది ప్రస్తుతం దొరికిన ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకుని దేశ దేశాలు, పుణ్యతీర్థాలను దర్శించుకుంటున్నారు. కొంతమంది సంఘుసేవ చేస్తున్నారు. ఇటీవల ఒక రీయూనియన్(reunion)కు వెళ్ళినప్పుడు, అక్కడికి వచ్చిన చాలామంది అచ్చటి పేదపిల్లలకు పుస్తకాలను ఉచితముగా పంచిపెట్టే ఒక పథకాన్ని చేపట్టి కొన్ని గ్రామాలకు వెళ్ళి మానవతా దృక్పధంతో సహాయము చేస్తున్నారు. మరి కొందరు వాలంటీర్లు పేదలకు ఉచితముగా

ఈ పాశ్చాత్య దేశాలలో కూడా మనకు ఇలాంటి సీనియర్ సిటిజన్లు తారసపడతారు. విదేశీయులు చాలామంది వారివారి కమ్యూనిటీ వారికి ఏదోఒకవిధంగా సహాయము చేస్తున్నారు. ప్రతి కమ్యూనిటీ వారికి వారి కమ్యూనిటీవారితో అవినాభావ సంబంధము ఉంటుంది. దీనికి కారణము ఒకే రాష్ట్రము నుంచి లేదా ప్రాంతము నుంచి రావటము, ఒకే భాషను మాట్లాడటము. అందువల్ల ఈ సీనియర్స్ అంతా ఒకచోట చేరి ముచ్చటించుకోవటానికి ప్రభుత్వ సహాయముతో లేదా కమ్యూనిటిలో ఉన్న సభ్యుల ఆర్థిక సహాయాలతో ఒక వేదికనకు ఏర్పాటు చేసుకుంటున్నారు. నాకు తెలిసిన ఒక చిన్న ఉదాహరణ. నేను తరచుగా వెళ్ళే ఒక షాపింగు మాల్లో ప్రతి గురువారము, శుక్రవారము ఒక కమ్యూనిటీ సీనియర్ సిటిజన్లు గుంపులుగా చేరి కాఫీ తాగుతూ ముచ్చటించుకుంటూ ఉంటారు. వారంతా ఒకే దేశీయులు, వారి సమస్యలు, ఆనందాలు, విశేషాలు చక్కగా ముచ్చటించుకుంటూ ఉంటారు. వారిలో ఒక తెలియని ఆనందము కనబడుతుంది. ఇలాంటివే మరికొన్ని ఉదాహరణలు మన భారత దేశీయులు, ఇతర భాషలవాళ్ళు కొన్ని కమ్యూనిటీ సెంటర్లలో ప్రతీ నెలా "సీనియర్స్ డే" అని ప్రకటించుకుని వారి మానసిక ఆహ్లాదానికి కార్యక్రమాలను చేబడుతున్నారు.

వీరికి వారికన్న చిన్నవారయిన కమ్యూనిటీ సభ్యులు కార్యక్రమ నిర్వహణలకు సహాయము చేస్తున్నారు.






తెలియచేస్తున్నారు, మగవారు ఆర్ధిక విషయాలను చర్చిస్తారు. ఎవరైన భారతదేశమునుంచి వచ్చిన ప్రత్యేక వ్యక్తులువుంటే ఈ సీనియర్స్ వారిని ఆహ్వానించటము లేదా సీనియర్స్ అంతా కలసి "ఒక పిక్నిక్"కు వెళ్ళటము వంటి ఎన్నో ఉపయోగరమైన కార్యక్రమాలు చేస్తున్నారు.

ఇలా సీనియర్స్ ఒక చోట చేరటానికి ఒక వేదిక అనేది ఉండటము ప్రస్తుతము ఒక ముఖ్య అవసరముగా మారిపోయింది. మన తెలుగువారిలో కూడా మన కళ్ళ ముందే ఎంతో మంది తల్లిదండ్రులు ఉన్నారు. వారిలో ఎంతోమందికి ఎన్నో అమూల్యమైన కళలు ఉన్నాయి. వీటిని మన తరానికి అందించే శక్తి ఉండి ఆ తరుణము కోసము ఎదురు చూస్తున్నారు మన సీనియర్స్. మరి మన తెలుగు వారు కూడా ఇటువంటి సీనియర్స్ వేదిక కావాలని ఎంతో ఉత్సాహాన్ని వ్యక్త పరుస్తున్నారు. ఆ రోజు ఎప్పుడు వస్తుందో వేచి చూద్దామా!

*"After a lifetime of working, raising families, and contributing to the success of this nation in countless other wavs, senior citizens deserve to retire with dignity"* - **Charlie Gonzalez**

❖


With Bestcompliments from

**Sri Tadepalli Radhakrishna & Smt Padmavathi**

on the occasion of their

**Diamond Jubilee**

**Wedding Anniversary**



Donated $101.00 to

**TELUGU BADI**

Organised by

Sydney Telugu Association

# తెలుగు అసోసియేషన్ సిడ్నీ

**Telugu Association Inc., Sydney is proudly celebrating it's Ugadi Sambaralu on 5th of April, 2015 at Bahai Centre, Silver Water, NSW 2128**

Telugu Association Inc Sydney has specially designed

**A Fun Filled, Entertainment Packed and a Star Studded Evening**


With Local and Overseas artists to showcase
its 22 years Service to Telugu Community


and to Specially thank

Telugu Community for its support to Telugu Association Inc., for the past 22 Years

## Star Highlights

**A complete musical and entertainment evening with delicious dinner**


Kousalya


Mrudula


Krishna Chaitanya


Seetha Prasad

## VENUE:

Sydney Bahai Centre
107 Derby St, Sliverwater, NSW 2128

## TIMINGS:

5th of april 2015 Easter

Sunday: 4:30 Pm 10:00 PM

## TICKETS:

**Adult/Student - $25/-**

**Child - $15/-**
( Age below 12 years )

**Please attend this fun filled event and show your support to Telugu Community**

SPONSORS

TaxNET Australia, Suit 7 Level 7, Strathfield Plz. 11 Boulevarde Pde Strathfield, NSW 2135. Gopal K Gatiganti, Regd. Tax Agent. Ph: 9746 5858 Fax: 9746 5865 Mob: 0433 333 585. gopal@taxnetaustralia.com.au www.taxnetaustralia.com.au

Apex Dental Centre. Gentle, Caring & Quality Dentistry. www.apexdentalcentre.com.au

Associated Accounting Services (AAS). Suit 11, Upper Gr floor, 55 Phillip St Parramatta NSW 2150. Venkat Kantipudi, Regd. Tax Agent. Ph: 9633 2636 Mob: 0421 374 365. Tax Returns & Homeloans

Westmead Doctors

VINS Taxation Services. Sreenivasa Rao Kuchi, Regd Tax Agent & Accountant. Tax Returns*GST*BAS*Homeloans. Suite 4, Gr Level, 169 Macquarie St ParramattaNSW 2150. Ph: 9893 7877 M: 0413 362 797 Fax: 9893 9566. www.vinstaxation.com.au

Rainbow Dental Practice. Shop 5 / 7 Murray Rose Ave, Sydney Olympic Park. info@rainbowdental.com.au 02 8021 5285 www.rainbowdental.com.au

Paradise Biryani House

www.indausimmigration.com INDAUS IMMIGRATION Immigration Professionals....Since 2003

Darbar Fine Indian Cuisine

SOFTLABS. IT Training & Consulting Services. Sreeni Pillamarri 0410 756 040. COURSES OFFERED: Business Analysis, PreSales Analysis, Software Testing, Project Management

98.5 TELUGU VANI

Mirch Masala Indian Cuisine. Dine In — Take Away — Home Delivery & Licensed. 02 9746 3889

desiecall Free International Calls

For further details and tickets, please contact/sms Siva Peddibhotla on 0430 190 012 or Pran Juluru on 0424 168 319
www.sydneytelugu.org, email: president@sydneytelugu.org

Follow us on www.facebook.com/telugu.sydney.3

# ఉగాది వేడుకలు - విదేశీ కళాకారులు









*కౌసల్య తన పదహారు సంవత్సారాల సినీకెరియర్ లో దాదాపు 300 గీతాలు, టెలి సీరియల్స్ కు దాదాపు 200 గీతాలు పాడగా, ఎండమావులు సీరియల్ టైటిల్ సాంగుకి మరియు సత్యభామ సినిమాలో "గుండెలోన నువ్వే' సాంగుకి నంది అవార్డులు పొందారు.* ETV లో సంగీతం ఆధారంగా రూపొందించిన రియాల్టీ షో 'పాడుతా తీయగా' లో విజేత అయిన కౌసల్య, టెలివిజన్ లో ఇప్పుడు ఎన్నోపాత్రలు నిర్వహిస్తున్నారు. మ్యూజిక్ ఆధారంగా రూపొందిస్తున్న ప్రోగ్రాంలకు సలహాధారినిగా, *ఎదుగుతున్న గాయనీ గాయకులకు మెంటార్ గాను తమ సహకారాన్ని అందిస్తున్నారు. తమ మధురమైన గాత్రంతో సంగీత ప్రియులను అలరిస్తున్న కౌసల్య తను మ్యూజిక్ డైరెక్టర్ గా ఎదగాలని లక్ష్యం పెట్టుకున్నానని అంటున్నారు. కౌసల్య S. P. బాలసుబ్రహ్మణ్యం,* హరిహరన్, జేసుదాసు మొదలగు *ప్రముఖ గాయకుల సరసన పాడారు. మరియు ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్లు అయిన కీరవాణి, చక్రి, మణిశర్మ, వందేమాతరం శ్రీనివాస్ మొదలగు వారితో పని చేశారు.*

# షష్టిపూర్తి లేదా ఉగ్రరధ శాంతి

*వ్యాస కర్త : సిడ్నీ వేద పండితులు శ్రీ నేతి శివరామకృష్ణ శాస్త్రి*

వ్యాస సేకరణ: జయ రవిచంద్రమూర్తి (J.P)

జ్యోతిష్యాస్త్ర ప్రకారము నవగ్రహాలు ఇచ్చే పూర్ణ ఆయుర్దాయము 120 సంవత్సరాలు. వేదోక్తమయిన పూర్ణాయుర్దాయము 100 సంవత్సరాలు అని చెప్తారు. అంతకు మించినది విపరీతాయుర్దాయము అంటారు. విశిష్టాద్వైత ఆచార్యుడైన రామానుజాచార్యుల వారు 120 సంవత్సరాలు జీవించారు. ఇక వేదోక్తమైన ఈ 100 సంవత్సరాలో 60 సంవత్సరాలకు, 70 సంవత్సరాలకు, 82 సంవత్సరాలకు ఒక ప్రత్యేకత ఉంది. వీటిలో 60 సంవత్సరాలకు ఉగ్రరధుడుఅను, 70 సంవత్సరాలకు భీమరధుడుఅను వారి వలన మృత్యువాత పడే అవకాశము ఉండుట వలన వైదిక ప్రోక్తమైన శాంతి చేయట ఆచారముగా ఉన్నది. అలాగే 82 సంవత్సరములకు సహస్ర చంద్ర దర్శనము, 100 సంవత్సరములకు శతాభిషేక వైదిక విధులను నిర్వర్తిస్తున్నారు.

ఇక షష్ఠిపూర్తి లేదా ఉగ్రరధ శాంతి. శింశుమార చక్రం లేక కాల పురుష చక్రం దీనినే ఇంగ్లీషులో "జోడియాక్"(Zodiac) అంటారు. ఈ చక్రములో గ్రహాలన్నీ చారవశము చేత 60 సంవత్సరాలకు సుమారు తాను ఉన్న స్థానానికి చేరతాయి. మనము జన్మించిన నాటి జాతక చక్రగ్రహ సంపత్తి మరల 60 సంవత్సరముల వయస్సు వచ్చునాటికి ఏర్పడుట వలన ఈ షష్ట్యబ్దిపూర్తికి ప్రాముఖ్యత వచ్చినది.

ఈ శాంతికి శివ, శౌనక, బోధాయనోక్తములైన ఆగమ ప్రక్రియల ద్వారా శాంతికర్మ ఆచరించుట చేత తదవ మృత్యు నివారణ కలగటమేకాక సర్వతో ముఖశ్రేయస్సు నందుకోగలరు. ఈ శాంతి ప్రక్రియలకు ధర్మ శాస్త్ర గ్రంధమైన "నిర్ణయ సింధు" పరమ ప్రమాణము.

వైదిక ప్రక్రియ తమ తమ లౌకిక దేశ కులాచారములను జోడించి వివిధ ప్రాంతముల వారు శాంతి ప్రక్రియగా జరుపుకుంటున్నారు.

60 సంవత్సరములు దాటిన మాతా,పితృలకు వారి పిల్లలు తమ తమ విభవము కొద్ది ఒక పెద్ద పండుగగా చేయటం అనాదిగా వస్తున్న ఆచారము. ఇక వైదికము కాకపోయినా వేడుక కోసము పునర్వివాహతంతు, మాంగల్య ధారణ, లౌకిక ఆచారము అయ్యింది.

వేదోక్తమైన శాంతితో పరివార దేవతలతో కూడిన అమృత, మృత్యుంజయారాధన ముఖ్యమైన అంశము. ఇక ఈ షష్టిపూర్తి పండుగను రెండు రోజుల పాటు జరుపుకుంటారు. దీనికి పూర్వాంగములుగా మృత్యుంజయ జపము, తర్పణ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, అరుణ ప్రశ్నతో కూడిన సూర్య నమస్కారములు చేయిస్తారు.

ముందురోజు ఉదయం దంపతులు దగ్గిరలో ఉండే నదిలో మృత్తికా స్నానమాచరిస్తారు. ఆ తరువాత మంటపారాధన, దేవతాహ్వానము, ఉగ్రరధ దేవతా మండలాన్ని ప్రధాన దేవతా కలశముతో పాటు సంవత్సర, ఆయన, ఋతు, మాస, పక్ష, తిధి, వార, నక్షత్ర, యోగ, కరణ, రాశి, రుద్ర, దుర్గ, సప్తబ్రహ్మ, మరుత్, పంచఅహ్మ, నవగ్రహ, అష్టదిక్పాలక, సముద్ర, నది, శతచిద్ర, మృత్ర్యుంజయ కలశాలన్నిటిని అంటే ప్రధాన దేవతల కలశాలతో పాటు ఇప్పటిదాక చెప్పిన అన్ని కలశాలను ఆవాహన చేస్తారు. ఆ వేదిక ఇన్ని కలశాలతో కనబడటము ఒక కన్నులపండుగ.

ఇక మరుసటి రోజు ముందురోజు ఆహ్వానం చేసిన ఆ దేవతలకు షట్ పాత్ర విధానముగా హోమము చేస్తారు. ఈ హోమానంతరము గోదానముతో కలసి దశదానములను ఇచ్చుకొనుట ఆచారముగా పాటిస్తున్నారు.

అనంతరము ఈ దంపతులకు శతచిద్ర శూర్పాభిషేకము పవమాన, నమక మంత్రాలతో చేస్తారు(అంటే ఒక వంద చిల్లులు గల జల్లెడను ఉపయోగించి అన్న మాట). ఇక మంగళ స్నానమనంతరము ఒక వృద్ధ దంపతులను పార్వతీ పరమేశ్వరులుగా భావించి దంపతి పూజ చేయటం ఆచారము. చివరగా వేద పండితులతో వేదాశీర్వచనము, ముత్తైదువలత మంగళవాహారతులతో ఈ కార్యక్రమము ముగుస్తుంది. ఇది షష్టిపూర్తి లేదా ఉగ్రరధ శాంతి ప్రక్రియ.


ఒక్క మాటలో చెప్పాలి అంటే ఈ షష్టిపూర్తి కార్యక్రమం కూడా ఒకరకమైన "థాంక్స్ గివింగు"(Thanks Giving)గా అనుకోవచ్చు. ఈ పాశ్చాత్య దేశాలలో ప్రతీ సంవత్సరము "థాంక్స్ గివింగు" అని సెలవలు ఇచ్చి మరీ జరుపుకుంటారు కదా! అలాగే ఈ షష్టిపూర్తి కార్యక్రమం ద్వారా దేవతలందరికీ "థాంక్స్ గివింగు" గా అని నాకు అనిపిస్తుంది.

❖

## ఉగాది వేడుకలు - విదేశీ కళాకారులు

కృష్ణ చైతన్య ఒక ఇంజనీరింగ్ విద్యార్ధి. సూపర్ సింగర్ రియాలిటీ షోతో కృష్ణ చైతన్య లైం లైట్ లోకి వచ్చారు. అయన పడవ తరగతి తరువాత K.రామాచారి గారి Little Musicians Academy(LMA) లో చేరారు. వీరికి 2006 లో Tenth Class సినిమాలో ప్లేబాక్ సింగర్ గా 'మౌనమేల మనసా' అన్న పాటతో మొదటి మొదటి బ్రేక్ దొరికింది. a తరువాత వీరు అనేక చిత్రాలలో పాటలు పాడారు, ముఖ్యంగా 'జిల్ జిల్ జింగా' (హ్యాపీ డేస్) ,'కళాశాలలో కన్ఫూజన్' (కొత్త బంగారు లోకం), 'చాల్లేగాని'(గమ్యం) వంటి పాటలతో యువతను ఆకట్టుకొంటూ అంచెలంచెలుగా ఎదుగుతున్న ఒక వర్ధమాన గాయకడు కనపడుతున్నాడు.

ఫిబ్రవరి 19, 2014లో ఈయనకు ప్రసిద్ధ టెలివిజన్ యాంకర్ మృదలకు వివాహం జరిగింది. మృదుల అయ్యంగార్ కెమెరా ముందు గత కొద్ది సంవత్సరాలుగా చర్చనీయాంశంగా రాణించారు. యాంకర్ గా తెలుగు టెలివిజన్ పరిశ్రమ లో ఆమె ఒక సముచిత స్థానాన్ని ఏర్పరచుకుంకున్నారు. వనితా TV మరియు NTV నుంచి Zee తెలుగు మరియు Maa TV వరకు మరియు TV9 నుంచి Tollyవుడ్ లైవ్ వరకు, ఎన్నో విజయవంతమైన షో లకు ఆమె హోస్ట్ గా పాపులారిటీ చార్ట్స్ లో అగ్రస్థానం సంపాదించారు. మా టీవీ అందిస్తున్న 'ఊరి వంట', టాలీవుడ్ ఛానెల్లో 'గుడ్ మార్నింగ్' మరియు జీ తెలుగు లో 'భక్తి సమాచారం' ఆమె ప్రస్తుత కార్యక్రమాలు కొన్ని.






# అరుణోదయం

*రచన : సోమంచి పద్మావతి శర్మ*

హైద్రాబాదులో అది సెక్రటేరియట్ ఆఫీస్. ఒకరోజు సెక్రటేరియట్ ఆఫీసులోనున్న రెవిన్యూ డిపార్టుమెంటు చాలా కోలాహలంగా ఉంది. ఆ డిపార్టుమెంటులోని పైస్థాయి అధికారి అడిషనల్ సెక్రటరీ నుండి క్రిందిస్థాయి అయిన ప్యూన్ దగ్గరనుండి ఉద్యోగులు క్రొత్తగా రాబోయే సెక్రటరీ అరుణ్ కుమార్,IAS కొరకు ఎదురుచూస్తున్నారు. ఆడ,మగ ఉద్యోగులందరూ ఎవరికి నచ్చిన విధంగా వారు పూలబొకేలు, పూలదండలు పట్టుకొని స్వాగతం పలకడానికి వేయికళ్ళతో ఎదురు చూస్తున్నారు. అనుకొన్న సమయానికి రాలేక పోయినా హైద్రాబాదులోనున్న ట్రాఫిక్ దాటుకుంటూ కొంత ఆలస్యంగానయినా ఆఫీసుకి చేరుకోగలిగాడు, అరుణ్ కుమార్. అడిషనల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీ ఇలా అధికారులందరూ అరుణ్ కుమార్ ని పూలమాలలతో సత్కరించి, మిగిలిన స్టాఫును అతనికి పరిచయంచేసి - సంబంధించిన అధికారి అరుణ్ కుమార్ ను అతనికి కేటాయించిన ఛాంబరుకు తీసుకుని వెళ్ళాడు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు చిన్న టీ పార్టీగా గెట్ టుగెదర్ మీటింగ్ ఏర్పాటు చేశామని కొద్దిపాటి సమయాన్ని స్టాఫ్ కొరకు కేటాయించాలని ఆ అధికారి అరుణ్ కుమార్ కి తెలిపాడు. అందుకు అరుణ్ కుమార్ అభ్యంతరమేమి చెప్పక “Ok, Alright , GoAhead “ అని అతని అంగీకారాన్ని తెలిపాడు.

డిపార్టుమెంటు అడిషనల్ సెక్రటరీని సెక్షన్ ఆఫీసర్ ను పిలిచి “ఏఏ కార్యక్రమాలు చేపట్టారు? ఎలా జరుగుతున్నాయి? ఏవేవి పనులు జరుగవలిసి ఉన్నాయి? “ ఇలా వివరంగా అన్నీ అడిగి తెలుసుకున్నాడు అరుణ్ కుమార్. ఆయనతో మాట్లాడి వచ్చిన ఆఫీసర్లు వచ్చిన రోజే ఆయన యొక్క సిన్సియర్ కమిట్ మెంట్ కు చాలా ఆశ్చర్య పడ్డారు. సాయంత్రం 4 గంటలు అయ్యింది. మీటింగ్ హాల్ కి అందరూ చేరుకున్నారు. సభా మర్యాదలన్ని పూర్తిఅయ్యాక, అరుణ్ కుమార్ స్టాఫ్ నుద్దేశించి మరియు రెస్పాన్సిబుల్ ఆఫీసర్స్ ను ఉద్దేశించి క్రమశిక్షణా యుతంగా ఎలా ఉండాలి, రాష్ట్రంలో లంచగొండితనం లేకుండా ఎలా రూపుదిద్దాలి, అందరూ స్వచ్ఛంధంగా, కలసికట్టుగా కృషి చేస్తేనే రాష్ట్రం బాగు పడుతుందని సౌమ్యంగా సునిశితంగా, పద్ధతిగా ఉండవలసిన తీరును సారాంశంగా తెలియ చేసాడు అరుణ్ కుమార్.

అరుణ్ కుమార్ క్రమేపి డిపార్టుమెంటులోని వ్యవహారాలన్నీ అర్థంచేసుకుంటున్నాడు. గవర్నమెంట్ బీదలకు కేటాయించిన భూపంపిణీ కార్యక్రమాలలో అనేక అవక తవకలు జరుగుతున్నాయని వివిధ వార్తా పత్రికలలో వచ్చిన విషయాలన్ని చూచి “అలా ఎందుకు జరుగు తున్నాయని, ఎవరు దీనికి బాధ్యులని” సంబంధించిన అధికారులను అడిగి తెలుసు కున్నాడు అరుణ్ కుమార్. కూపీ లాగగా ఒక వ్యక్తి ప్రమేయం వలన అసలైన ఆర్థికంగా అణగారిన వర్గానికి కాకుండా వేరేవేరే రాజకీయ ప్రాబల్యంతో ఉన్నవాళ్ళకి భూపట్టాలు ఇచ్చినట్లు తేలింది. ఈ విషయంపై సమగ్రంగా పరిశీలించి అక్రమంగా భూములు పొందిన వారి దగ్గరనుండి స్వాధీనం చేసికొని అర్హులైన వారికి, కనీస ఆర్థిక స్థోమతలేని దరిద్రరేఖకు క్రింద ఉన్న అసలయిన బడుగు, బలహీన వర్గాలకు పట్టాలివ్వాలని అరుణ్ కుమార్ ఆధ్వర్యం వహించి ఆదేశించాడు క్రింద ఆఫీసుర్లకు. పైగా పనిచేసేటప్పుడు రాజకీయ వత్తిడికి లొంగకూడదని అటువంటి వారి ప్రాబల్యం తగ్గించాలని ఆదేశించాడు అరుణ్ కుమార్. ఈ ఆదేశాలతో సెక్షన్ ఆఫీసరుగా ఉన్న ధనుంజయ్ గొంతుక్కి వెలక్కాయి అడ్డు పడినట్లు అయ్యింది.

ధనుంజయ్ చరిత్ర కూడా ఇప్పుడు తెలుసుకోవలసి ఉంది. ఆదిలాబాదులో అతని తండ్రి ఒక గొప్ప ధనవంతుడు. రియల్ ఎస్టేట్ బిజినెస్, ఫైనాన్సు బిజినెస్ చేసి ఆ జిల్లాలో ఒక పేరున్న రాజకీయ పార్టీ పలుకుబడితో మకుటంలేని మహా రాజుగా వెలుగుతున్నాడు. తనకున్న పరపతితో తన కొడుకుని సచివాలయంలో ఉద్యోగిగా చేర్పించగాలిగాడు. ఆ పరపతితోనే జిల్లాలో కొన్ని భూములు డమ్మీ పేర్లతో ఆక్రమించుకొని డబ్బు చేసుకోవడం అయ్యింది. అలాగే

చెరువులు ఆక్రమించి స్థలాలుగా చేసికొని డబ్బు చేసుకోగలిగాడు. ఈ ప్రక్రియ సెక్రటేరియట్ లోనున్న తన కొడుకు ద్వారా సాధించుకోవడం జరిగింది. ఈ విషయాలన్నీ వెలుగులోకి వచ్చి తన పీక్కి ఎక్కడ చుట్టుకుంటుందోనని ఇప్పుడు ధనుంజయ్ కి వచ్చిన భయం. ఆతను ఊహించినట్లుగానే అరుణ్ కుమార్ సెక్రటరీగా వచ్చాక ఆ డొంక కదులుతోంది.

ఒక సామెత ఉంది, ఒకరిని ఒకసారి మోసగించవచ్చుగాని, అన్ని సార్లు మోసగించడం కుదరదని. ఎప్పుడో ఒక్కప్పుడు ఆ మోసాలు బయట పడక తప్పవు. డబ్బుతో, పలుకుపడితో అవినీతితో అభివృద్ధిలోకి వచ్చినవాళ్ళే ఎప్పుడో ఒకప్పుడు ఆ కీర్తి ప్రతిష్టలు మంటగలవక తప్పవు. సహజంగా ఆఫీస్ వ్యవహారాలో గ్రౌండ్ వర్క్ కి మూల కారణంగా క్రింది ఉద్యోగులే ఉంటారు. పైఅధికారులు సరిగా పట్టించుకోకపోవడం వల్ల క్రింద వ్యక్తుల మీద నమ్మకంవల్ల సరిగా పరిశీలించక పోవడంవల్ల కూడా ఇలాంటి అవకతవకలు జరగవచ్చు. అరుణ్ కుమార్ ఒకసారి ధనుంజయ్ ని పిలిచి లబ్ధిదారుల వివరాలన్ని చూసాక చాల వరకు ఆర్ధికంగా అభివృద్ధిగా ఉన్న వాళ్ళకే భూమి కేటాయించడం జరిగిందని గ్రహించాడు. ఎందుకిలా చేశారని అడుగగా, నాకేం తెలియదు, పై అధికారులకు లిస్టు పంపించాను, వాళ్ళే ఆ వ్యవహారాలన్నీ చూసుకున్నారని తప్పించుకోబోయాడు.

ఇదే విషయం అధికారులను అడగగా ఛీఫ్ మినిస్టర్ గారు ఇచ్చిన కాలవ్యవధి మాకు సరిపోక అప్లికేషను పెట్టిన వాళ్ళందరికీ భూములు కేటాయించినాము అన్నారు. ప్రస్తుత రాజకీయనాయకులు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చే వారే కాని అవి అమలు పరిచే వారు తక్కువగా ఉంటున్నారు. సరియైన బీదలకు ఇల్లుండవు వాళ్లకి ఇంటి అడ్రస్సులు ఉండవు. ఇంటి అడ్రస్ లేకపోతే రేషన్ కార్డులు, ఆధార కార్డులు, ఇలాంటి గుర్తింపు కార్డులు వాళ్లకి ఎక్కడినించి వస్తాయి. ఇవ్వన్నీ ఒక దానితో ఒకటి లింకు అయిఉంటాయి. ఇక ఇల్లు పట్టా కావాలన్నా భూమి పట్టా కావాలన్నా ఇవన్నీ అవసరం. ఈ ముఖ్య అవసారాలను గ్రహించిక భూపంపిణీ చేసేయాలంటే ఎలా? అర్హులను ఎలా గ్రహించగలరు. అరుణ్ కుమార్ ధనుంజయ్ తో సాత్వికంగా మాట్లాడుతూనే వాళ్ళ వూరు కుటుంబవిషయాలు అతని తండ్రి విషయాలు సంభాషణలో రాబట్టగాలిగాడు.

ఒకప్పుడు అరుణ్ కుమార్ ధనుంజయ్ ది ఆదిలాబాద్ జిల్లాలోని ఒక పల్లె గ్రామం. చిన్నప్పుడు ఇద్దరు ఆడుకొంటూ ఉండేవారు. ఆ తరువాత ఎవరి చదువులు వారు చూసుకుంటూ ఊర్లు తిరుగుతూ ఎవరెక్కడున్నారో తెలియక పోవడం వలన ఒకరి విషయం మరొకరికి తెలియకుండా అయ్యింది. దీనికి ఒక ప్రగాఢ కారణం కూడా ఇద్దరినీ దూరం చేసింది. పెద్దవాళ్ళయ్యాక ఇప్పుడే ఇద్దరూ కలుసుకోవడం ఇద్దరి రూపురేఖలు మారిపోవడం వలన ఒకరినొకరు ఆనమాలు పట్టుకోలేకపోయారు. ఒకే ఆఫీసులో ఉండటం వలన ఆఫీస్ వ్యవయారాలు చర్చించుకోవడం వల్ల ఇప్పుడు ఈ విషయాలన్నీ బయటపడ్డాయి.

ఒక నాటి చిన్నప్పటి అరుణ్ కుమార్ చరిత్ర కూడా మనం తెలుసుకోవాలి. అరుణ్ కుమార్ తండ్రి రాజయ్య ఒక నిరుపేద కుటుంబంలో జన్మించాడు. రాజయ్య తండ్రి తన పిల్లలకు పెళ్ళిళ్ళు చేసి , అందరి ఆలనా పాలనా చూసి ఒక పాత పెంకుటిల్లు లాంటిది మిగిల్చి కన్నుమూశాడు. రాజయ్య అని పేరే గాని రాజ్యాలేమి అతనికి లేవు. అంతంత మాత్రంగా జీవితం గడపడం కష్టమవుతూ ఉండేది. ముగ్గురు పిల్లలని పోషిస్తూ భార్యా భర్తలు బ్రతకటమే కష్టముగా ఉన్న సమయంలో ఒక బేకరి షాప్ వానిని పట్టుకొని అతనిచ్చిన బేకరి సరుకులు బన్నులు, రస్కులు, బిస్కట్లు మొదలగునవి అమ్ముకొంటూ జీవనోపాది ఏర్పరుచుకున్నాడు రాజయ్య. విశ్వాసంగా పనిచేయడం వల్ల ఆ బేకరీ షాప్ ప్రసిద్ధిగాంచడంవలన డీలర్ షిప్ తీసికొని కొన్ని షాపులకు సరుకులు పంపిణీ చేసి వేరే వేరే ఊళ్ళల్లో బ్రాంచిలు పెట్టి ఆ విధంగా రాజయ్య ఆర్ధికంగా పరవాలేదనే స్థితికి వచ్చాడు. తన ముగ్గురు పిల్లలకి కొద్దో గొప్పో చదువు చెప్పించగలిగాడు. అరుణ్ కుమార్ రాజయ్య సంతానంలో ఆఖరి వాడు. చాలా ఆత్మాభిమాని. పట్టుదలగల వ్యక్తి. మంచి స్వభావముగల మనిషి. ఒక నాటి మనుస్సులో నాటుకు పోయే సంఘటనతో తనకున్న పట్టుదలతో IAS చదివి ఈ నాడు ఈ స్థితికి

రాగలిగాడు అంటే ఎంతటి అకుంఠిత దీక్ష అరుణ్ కుమార్ కృషి వెనక ఎంత ఉందో గ్రహించవచ్చు.

చిన్నప్పుడు అరుణ్ కుమార్ వాళ్ళున్న రెండిళ్ళ అవతల ఒక భవంతి ఉండేది. ఆ భవంతి యజమాని కొడుకే ఈ ఆఫీసులో ఉన్న ధనుంజయ్. అతని తండ్రిని గురించి ముందే ప్రస్తావించుకొన్నాము. ఇంటి నిండా నౌకర్లు చాకర్లతో రెండు మూడు కారులు మెయిన్ టైన్ చేస్తూ ఆ ఊళ్ళో అతనంటే భయపడుతూ అందరూ వంగి సలాం కొట్టే జనంతో ఎప్పుడూ బిజీగా తిరిగుతూ ఉండేవాడు.

పిల్లలకు తల్లి తండ్రుల ఆస్తులూ అంతస్థులూ తెలియక వారిలో భేదాభిప్రాయాలు లేకుండా ఆనందంగా ఆడుకుంటూ ఉంటారు. అది వాళ్ళ బాల్య దశ. కానీ పెద్దలకే అంతరాలు కనబడుతాయి. డబ్బున్నవాళ్ళు లేనివాళ్ళు అని అంతస్థులూ స్థాయిలూ కొలుచుకుంటూ వ్యత్యాసం చూసుకుంటూ ఉంటారు. ఈ భేదాలు తెలియక అరుణ్ కుమార్ ధనుంజయ్ ఆడుకుంటూ ఉండేవారు. ఒక రోజు అలా ఆడుకుంటూ ఉండగా ధనుంజయ్ తండ్రి కారులో వెళుతూ ఉండగా కొడుకును చూసి, కారులో నుండి దిగి తన కొడుకును కొట్టుకొంటూ అడ్డమైనవాళ్ళతో ఆడుతున్నావా! మీ నాన్నేంటి? వాళ్ళ నాన్నేంటి? వాళ్ళ నాన్న బిస్కుట్టులు రస్కులు అమ్ముకునేవాడు, అలాంటి వాడి కొడుకుతో నీకేం స్నేహం అంటూ ఇంటికి లాక్కుంటూ తీసికెళ్ళాడు.

ఆ ఒక్క సంఘటన అరుణ్ కుమార్ మదిలో మరుపురాని ఘట్టంగా ప్రగాడంగా నాటుకుపోయింది. ఆ నాటి నుండి ధనుంజయ్ తిరిగి రానేలేదు అరుణ్ కుమార్ అతనితో ఆడనూ లేదు. వయసు పెరుగుతున్న కొద్దీ అనేక ప్రశ్నలు అరుణ్ కుమార్ మదిలో మెదలసాగాయి. నాన్నకు డబ్బులేక పోవడం వాళ్ళే కదా ఈ అంతరం ఏర్పడింది? డబ్బున్న వాళ్ళే మనుషులు డబ్బులేని వాళ్ళు మనుషులు కాదా? ఆ డబ్బు ఎలా సంపాదిస్తున్నారో అక్కర లేదా? అబద్దాలతో అప్రమాణాలుతో అన్యాయంగా ఇతరుల ఆస్థులు ఆక్రమించుకొని చెరువుగట్లు పూడ్చుకొని స్థలాలు అమ్ముకొంటూ గొప్ప డబ్బున్న వాళ్ళమని అనిపించుకోవడం పెద్ద గొప్పా? నీతి నియమం అక్కరలేదా నిజాయితీగా కష్టపడి తనకున్న దానితో తృప్తి పడుతూ జీవించడం గొప్ప కాదా? ఇలా అనేక ప్రశ్నలతో వయసుతో పాటు అలోపించచేసింది ఆ సంఘటన అరుణ్ కుమార్ ని.

నాటి నుండి అతనిలో పట్టుదలా మేదా శక్తి ద్విగుణీకృతమయ్యి బాగా చదువుకుని ఫస్ట్ రాంకులు సాధించుకోగాలిగాడు. ఆ కృషీ ఆ పట్టుదలే ఈనాడు అరుణ్ కుమార్ IAS అవడానికి కారణమయ్యింది.

మానవత్వం మరుగున పడిపోయి, మనుషుల అంతర్యాలలో అంతరాలు పెంచుకుంటూ, అంతస్థులు నిర్మించుకుంటూ పోతే అట్టడుగు ఆర్థిక బలహీన వర్గం వాళ్ళు వాళ్లకెలా కనపడుతారు? డబ్బుంటే ఏదైనా సాధించవచ్చు, డబ్బే పరమావధి అనుకొని అనేక అక్రమ మార్గాల ద్వారా అడ్డదారులు తొక్కుకొంటూ ఆ డబ్బును ప్రోగుచేసుకొంటారు ధనుంజయ్ తండ్రి లాంటి వాళ్ళు. అలాంటి వాళ్ళు ఎప్పుడో ఒకప్పుడు చట్టం చేతికి దొరికిపోక తప్పదు. కొడుకు ధనుంజయ్ అండతో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం చేసి వారినుండి ఆక్రమించుకున్నారు ధనుంజయ్ తండ్రి.

అరుణ్ కుమార్ వచ్చాక ఆ భూములన్నీ వెనక్కి రప్పించి అసలైన ఆర్థికంగా వెనకబడిన అట్టడుగు వర్గానికి రేషన్ కార్డులు ఆధార కార్డులు రప్పించి అర్హులైన వారికి చీఫ్ మినిస్టర్ చేతే ఇప్పించాడు. ధనుంజయ్ పై క్రమశిక్షనా చర్యలు చెప్పట్టడం అతని తండ్రిపై చట్టపరమైన న్యాయపరమైన చర్యలు చేయడం జరిగింది. అరుణ్ కుమార్ చేసిన కృషిని అధికార ప్రభుత్వమే కాకుండా అప్పోజిషన్ పార్టీలు కూడా చాలా మెచ్చుకున్నాయి. అరుణ్ కుమార్ కి అందరి ప్రశంసలూ అందాయి. ఇలాంటి వారు డిపార్టుమెంటుకి ఒక్కరు ఉన్నా రాష్ట్రం బాగుపడుతుంది అలాగే దేశమూ బాగుబడుతుంది. అవినీతి అంతమవుతుంది అనీ రాష్ట్రము లో ఉన్న అన్నీ వార్తా పత్రికలలో పెద్ద పెద్ద హెడ్డింగ్ లతో ప్రచురింపబడినది. అరుణ్ కుమార్ ద్వారా అరుణోదయ కాంతులు అన్ని వర్గాల వారికీ సమానంగా ప్రసరింపబడ్డాయని అందరూ ఆనంద బడ్డారు.

❖

# భగవంతుడు భావప్రియుడు

**(మూలం : సత్య సాయిబాబా ఉపన్యాసములు)**

*సేఖరణ : సుకన్య మూర్తి ఇమ్మడి*

శ్రీశైల దివ్యక్షేత్ర సమీపంలో ఒక గ్రామం ఉండేది. ఆ గ్రామంలో రామకృష్ణ అను పది సంవత్సరముల వయసుగల బాలుడు elmentary స్కూల్ లో చదువుచున్నాడు. ఒక నాడు అతని స్నేహితులందరూ "రేపు శివ రాత్రి మా అక్క బావ శివుని దర్శించడానికి శ్రీశైలం వస్తారు, అక్కడ నించి మాయింటికి వస్తారు" అని ఉల్లాసంగా చెప్పుకోవడం విన్నాడు.

రామకృష్ణ ఇంటికి వచ్చి "అమ్మా! ఇంతవరకు మన అక్క, బావ మన ఇంటికి రాలేదు, ఎప్పుడు వస్తారు? మా స్నేహితులందరికీ వాళ్ళ అక్క, బావ వస్తారుట" అని చెప్పి గోలచేసి ఏడ్చినాడు. ఆ తల్లి అబ్బాయిని ఓదార్చి "నీకు కూడా అక్క, బావ ఉన్నారు, ఆ కొండపైన గుడిలో. మీ అక్క పేరు భ్రమరాంబ, బావ పేరు మల్లిఖార్జున స్వామి" అని చెప్పింది. వెంటనే రామకృష్ణ "నేను రేపు వెళ్లి మన అక్క, బావలను మన ఇంటికి రమ్మని పిలుస్తాను" అని మొండితనం చేసాడు. ఇక చేసేది లేక తల్లి తన ప్రక్కింటివారు శివరాత్రికి శ్రీశైల దేవాలయానికి వెళ్ళుచుంటే వారితో పాటు రామకృష్ణని కూడా పంపాలి అనుకొన్నది. రామకృష్ణ "అక్కకు, బావకు ఏదైన బహుమతి ఇవ్వాలి కదా?" అన్నాడు. "చిన్న వాళ్ళు పెద్దవాళ్ళకు ఇవ్వడం మర్యాద కాదు, ఏం కావాలో వాళ్ళే నీకు ఇస్తారు." అని రామకృష్ణను సమాధానపరిచింది తల్లి.


ప్రక్కింటి వారికి రామకృష్ణను అప్పగించి, వారికి కొంత ధనం ఇచ్చి అడిగినవి కొనిపెట్టమని చెప్పింది, రామక్రిష్ణ తల్లి. అక్కడ దేవాలయానికి వెళ్ళినాక ప్రక్కింటి వాళ్ళు, "ఇదిగో మీ అక్క భ్రమరాంబ, మీ బావ మల్లికార్జునుడు" అని రామకృష్ణకు చెప్పినారు. ఆ విధంగా రామకృష్ణ తల్లి చెప్పినట్లుగానే చెప్పినారు. నిశ్చల, నిస్వార్ధ ప్రేమతో, ప్రగాఢ విశ్వాసముతో రామకృష్ణ భ్రమరాంబ విగ్రహం దగ్గరుకు వెళ్లి " అక్కా! అమ్మ చెప్పింది నీవు ఇంటికి రావాలి" అని చెప్పినాడు. అలాగే మల్లిఖార్జున స్వామి దగ్గరుకు వెళ్లి " బావా! నీవు మా ఇంటికి రావలెను" అని ఏడ్చినాడు.

పూజారులు, "వీడు ఎవడో పిచ్చివాడు" అంటూ రామకృష్ణను బయటకు నెట్టివేసినారు. రామకృష్ణకి ఆవేదన అధికమై, ఏడుస్తూ, పరిగెత్తుతూ, పెద్ద కొండ రాయి మీదకు వెళ్లి "అక్కా, బావా ! మీరు రాక పోతే నేను బ్రతుకను, ఇక్కడ నుండి దూకి ప్రాణాలు వదులుతాను" అని అరిచాడు. రామకృష్ణ "ఆగు బాబు! మేము వస్తాము" అనే మాటలు విన్నాడు. ఆ తక్షణమే భ్రమరాంబ, మల్లిఖార్జునులు ఆ బాలునిని చేతిలోకి తీసుకున్నారు. పిల్లవాని కోరిక ప్రకారం వాళ్ళ ఇంటికి వెళ్లి, తల్లి కొడుకుని తమలో ఐక్యం చేసికొన్నారు.

ఇలా ధృఢ విశ్వాసంతో భగవంతుని కొలిచి, చేరువ కావాలి.

❖






తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని , తెలుగు వాణి లో పాల్గొనుడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org మీద గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 9:00AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినచ్చును.


తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని , తెలుగు వాణి లో పాల్గొనుడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org మీద గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 9:00AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినచ్చును.

# <u>దశమహావిద్యలు</u>

*మూడవ భాగము*

*రచన : శ్రీ దివాకర్ల సీతారామశర్మ*

## దశమహావిద్యలలో ఆరవ దేవత 'ఛిన్నమస్తా'



ఈమె రూపం ఈ క్రింది విధముగా వర్ణింపబడింది.


ప్రత్యాలీఢ పదాం సదైవ దధతీం ఛిన్నం శిరః కర్త్రికాం
దిగ్వస్త్రాం స్వకబంధ శోణిత సుధాధారాం పిబన్తీం ముదా |
నాగాబద్ధ శిరోమణీం త్రినయనాం హృద్యు త్పలాలంకృతాం
రత్యాసక్త మనోభవోపరి దృఢాం ధ్యాయేత్ జప సన్నిభామ్ ||

ఆమె రతీమన్మధుల మిధునముపై నగ్నముగా నిలబడియున్నది. మిరుమిట్లుగొలిపే కాంతితో ప్రకాశించుటవలన ఆమె నగ్నముగానున్నట్లు కనుగొనుట సాధ్యము కాదు. తలలేని మొండెముతోనుండి ఒక చేతితో తన ఖండిత శిరస్సును, రెండవ చేతితో ఒక కత్తెరను గైకొని నిలబడియున్నది. శిరస్సులేని మెడ నుండి మూడు రక్త ధారలు పైకి ఎగసి పడుచుండగా మధ్య రక్తపు ధారను తన ఖండిత శిరస్సు నందలి నోరు త్రాగుచూ మొండెమున కిరువైపులా నిలబడియున్న ఆమె పరిచారికలు మిగిలిన రెండు రక్త ధారలను గ్రోలుచుందురు. ఇది ఆమె విచిత్ర రూపం.

ఈమెకు ఐంద్రీ శక్తి, ప్రచండ చండీ, వజ్రవైరోచనీ అనే పేర్లు కూడా ఉన్నాయి. రమణ మహర్షి శిష్యులైన వశిష్ఠ గణపతి ముని ఛిన్నమస్తా దేవి ఉపాసనము చేసి దేవి దర్శనము చేసికొని నాడు. వారి కపాలము పైన ఉన్న బ్రహ్మ రంధ్రము చిట్లగా చూపరులకు ఒకానొక అనితర సాధ్యమైన కాంతి పుంజము వారి తలపై నిరంతరము కన్పడెడిది.

ప్రకాశ నాదముల లేదా కాంతి శబ్దముల సమ్మేళనము ద్వారా ఆవిర్భవించు సృష్టి ప్రక్రియనే భగవతి ఛిన్నమస్తాదేవి ప్రకటనమని తాంత్రికులు చెప్పుదురు.

కాంతి శబ్దముల సమ్మేళనము వలన ఉరుములు మెఱపులు ఉత్పన్నమగును. ఉపనిషత్తులు పేర్కొనిన 'విద్యుల్లేఖేవభాస్వరా' ఆమె రూపము. ఆమెను విద్యుత్తుతో కూడిన మెఱపని చెప్పవచ్చును. కుండలినీ యోగసాధనములో మానవ దేహమందు మూలాధార చక్రము వద్దనున్న సర్పాకార కుండలినీ శక్తి ఊర్ధ్వ ప్రయాణము చేయుచూ బ్రహ్మగ్రంధి, విష్ణుగ్రంధి, రుద్రగ్రంధి యనబడు మూడు గ్రంధులను భేదనము చేసి సహస్రార చక్రమును చేరుకొనవలెను. రుద్రగ్రంధి భేదనము భ్రూమధ్యమందున్న ఆజ్ఞాచక్రము వద్ద జరుగును. ఆజ్ఞాచక్రము చేరుకొనువరకు సాధకునికి ఇంద్రియములతో సంబంధముండును. సహస్రారమును చేరుకొను తదుపరి ప్రయాణము ఇంద్రియాతీతమయినది. లలితా సహస్ర నామములలో కూడా రుద్రగ్రంధివిభేదినీ (104 నామం) తరువాత సహస్రారాంబుజారూఢా(105 నామం) వచ్చుటను గమనింపవచ్చును. ఛిన్నమస్తాదేవి రూపము తలలేని మొండెముతో నుండుటను భౌతిక ప్రపంచముతోడి సంబంధమును లేదా ఇంద్రియవ్యాపార సంబంధమును లేకుండటకు సంకేతముగా గ్రహింపవచ్చును. ఇట్టి స్థితిని చేరుకొనినగాని దేవి దర్శనము కాదు.



ఛిన్నమస్తామహావిద్యా యంత్రం


ఛిన్నమస్తాదేవి యొక్క శక్తి వెన్నెముకలో మధ్యస్థముగానున్న సుషుమ్నా నాడి ద్వారా ప్రసరించును. సుషుమ్నకు ఇరువైపులా నున్న ఇడాపింగాళా నాడుల ద్వారా ప్రసరించు శక్తులు - వర్ణినీ, డాకినీయను పరిచారికలు.

సాధన : వస్తువుపై కాక వస్తుగ్రాహకమైన కాంతి పైననే ఏకాగ్రత నుంచుట సాధనా విధానము

**ఈమె మంత్రము:** ఓం శ్రీం హ్రీం హ్రీం ఐం వజ్రవైరోచనీయై హూం హూం ఫట్ స్వాహా

❖


## దశమహావిద్యలలో ఏడవ దేవత 'ధూమావతీ '



ధూమమనగా పొగ. ఆమె అజ్ఞానాపు పొగ లేదా అజ్ఞానశక్తి లేదా అసత్ శక్తి. ఈమె వైపరీత్య వక్రతలకు ప్రతీకయైన శక్తి. ఈమె రూపము ఈ క్రింది విధముగా వర్ణింపబడినది.

వివర్ణా చంచలా దుష్టా దీర్ఘా చ మలినాంబరా
విముక్త కుంతలా రూక్షా విధవా విరల ద్విజా |
కాకధ్వజ రధారూఢా విలంబిత పయోధరా
శూర్ప హస్తాతి రూక్షాక్షా ధూతహస్తవరాన్వితా ||

ఆమె రూపము అందవికారముగా, అసహ్యకరముగా కన్పట్టును. కళా విహీనమైన ముఖము పొడవైన చేతులు కలిగి నోటిలో కొన్ని దంతములు మాత్రమే మిగిలి ప్రేలాడు స్తనములతో అంగ వైకల్యములతో సంస్కార విహీనురాలై చంచల స్వభావురాలై మలినాంబరధారియై జుట్టు విరబోసికొని కాకిని పతాకముగా ధరించిన రథము నధిష్టించి కన్పట్టును. ఆమె విధవ కళతో ఒక చేతిలో చేటను ధరించి మరియొక చేతితో వరముద్రను ధరించును. మహాకాళికి మహాకాలుడు, తారకు అక్షోభ్యుడు, భైరవికి భైరవుడు భర్తలు. త్రిపురసుందరీ సంప్రదాయములో శక్తి, శక్త యనునవి అవిభక్తములై ఒకటియే ఇరువురిగా నుండుట గమనార్హము. ఈ ధూమావతీ దేవికి మాత్రము భర్తలేడు. ఏ తంతువు లేని వితంతువు. ఈమె సృష్టికి పూర్వపు శక్తి. ఈమెను అవిద్యా విద్యా స్వరూపిణి యనవచ్చును. స్త్రీ ఏ దశలో నున్ననూ పూజ నీయరాలేయని తెలియజేయు శక్తియే ఈ మహావిద్య.



ధూమావతీ మహావిద్యా యంత్రం

**ఈమె మంత్రము:** 'ధూం ధూం ధూమావతీ స్వాహా '

❖

## దశమహావిద్యలలో ఎనిమిదవ దేవత 'బగళాముఖీ'




ఈమె వాక్స్తంభనకరీ విద్య. ఈమెయే రాజరాజేశ్వరీ మాత లేదా త్రిపురసుందరీ దేవి యొక్క సర్వసైన్యాధిపతియైన దండనాథ - వారాహీదేవత.
ఈమె రూపము ఈ క్రింది విధంగా వర్ణింప బడింది.

జిహ్వాగ్ర మాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడ యంతీమ్ |
గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం నమామి ||

ఆమె పసుపు వర్ణపు వస్త్రములు ధరించి ఎడమ చేతితో శత్రువుయొక్క నాలుకను లాగి పట్టి ఎత్తబడిన కుడిచేతితో వానిని గదా ప్రహారము చేయుచున్నట్లు అగుపడును.

ఆమె శత్రువుయొక్క వాక్కును స్తంభింపచేయును. ఆమెను శత్రు స్తంభనశక్తి యనవచ్చును. ఆమె ఏ విషయాన్నైనా దానికి వ్యతిరేకంగా మార్చివేయు శక్తిగల దేవత. ఆమె వాక్కును మౌనంగాను, జ్ఞానాన్ని అజ్ఞానంగాను శక్తిమతను నిర్వీర్యతగాను, అపజయాన్ని జయంగాను మార్చివేయు శక్తిగల దేవత. బగళాముఖికి కొండనాలుక లేదా అంగిలికి సంబంధమున్నది . దీన్నే 'ఇంద్రయోని' అంటారు. ఈ ఇంద్రయోని చక్షు, శ్రోత్ర, ఘ్రాణ ఇంద్రియములకు మధ్యస్థంగా ఉంటుంది. ఇంద్రయోనిపై ఏకాగ్రతను సాధింపగలిగితే ఇంద్రియములను అంటే ప్రాణశక్తులను వశం చేసుకొనవచ్చును.

సానుకూలమైన ఆసనములో కూర్చొండి మనస్సును స్థిరముచేసి కుంభకముతో బీజమంత్రమైన 'హ్లీం' పై ధ్యానము చేయటయే ఈమె సాధన.




**బగళాముఖీ మహావిద్యా యంత్రం**

**ఈమె మంత్రము :**
ఓం హ్రీం బగళాముఖి సర్వ దుష్టానాం వాచం ముఖం పదం
స్తంభయ జిహ్వాం కీలయ బుద్ధిం వినాశయ హ్లీం ఓం స్వాహా

❖

# దశమహావిద్యలలో తొమ్మిదవ దేవత 'మాతంగీ'



ఈమెయే సరస్వతి. బ్రహ్మదేవుని సతీమణి. మాతంగీదేవి. గురు సంప్రదాయమునకు ప్రతీక. ఈమె విశుద్ధ చక్రమందుంటుంది. ఈమెయే ఆలోచనా శక్తి. అక్షర శక్తి, వాగ్వాదినీ, వాక్శక్తి.

యోగసంప్రదాయం ప్రకారం, వాక్కుయొక్క నాలుగు పరిణామదశలు, నాడీమండలంలోని వివిధ సూక్ష్మస్థానాలలో కేంద్రీకృతమై ఉంటాయి. అవి వరుసగా పరా, పశ్యన్తీ, మధ్యమా, వైఖరీ అనబడే వాక్కు రూపాలు. మూలమైన పరావాక్కు వెన్నెముక మూలంలోను (మూలాధార చక్రంలోను) పశ్యన్తీ వాక్కు నాభిస్థానంలోను (మణిపూర చక్రంలోను) మధ్యమా వాక్కు హృదయస్థానంలోను (అనాహత చక్రంలోను) వైఖరీ వాక్కు కంఠస్థానంలోను (విశుద్ధ చక్రంలోను) ఉంటాయి. ఇందులో వైఖరీ వాక్కు ఒక్కటే బయటకు స్పష్టంగా ఉచ్చరింపబడుతుంది. దీనికి అధిష్ఠాత్రియే మాతంగీదేవి.


ఈ విషయాన్ని కావ్యకంఠ గణపతిమునితన ఉమాసహస్రకావ్యంలో ఈ విధంగా ప్రకటించినాడు.

భవతి పరావాక్ భైరవ్యాఖ్యా పశ్యన్తీసా కథితా తారా |
రసనిధిమాప్తా జిహ్వారంగం మాతంగీతి ప్రథితాసేయమ్ ||

శ్లో 16 – అష్ట త్రింశ స్తబకము

- *మూలాధార చక్రమునందున్న పరావాక్కు భైరవి యనబడును. మణిపూరము నందుండు పశ్యన్తీ వాక్కు తారాదేవీ యనబడును. రస నిలయమైన జిహ్వాయందు వైఖరీ వాక్కు మాతంగీ అనబడును. ఈ మాతంగీ దేవినే శ్యామలాదేవి అని కూడా అంటారు. ఈ మాతంగీ దేవి తన చేతిలో వీణను ధరిస్తుంది. ఈమెను కాళిదాస మహాకవి తన శ్యామలాదండకంలో మరకత శ్యామాయని (అంటే గరుడ పచ్చ వలే పచ్చనైనది) మహేంద్ర నీలద్యుతి కోమలాంగీయని (అంటే ఇంద్రనీల మణుల యొక్క కాంతి గలిగిన మృదువైన అవయవములు కలది) స్తుతించినాడు.*

ఈమెకు వాగ్వాదినీ, నకులేశ్వరీ, ఉచ్ఛిష్టచండాలీ, కీరకరా(చేతిలో చిలుకను ధరించునది) అను పేర్లు కూడా ఉన్నవి. స్పష్ట ముగా ఉచ్చరింపబడు వైఖరీవాక్కు యొక్క దేవతయే నకులేశ్వరీ యనబడును. అత్యంత భావగర్భితమై ఉచ్చరించుటకు వీలు కాని స్థితిలోనున్న పరావాక్కును సర్పాకార కుండలినీ శక్తిగా పెర్కొందురు. అదే స్పష్టమైన వైఖరీ వాక్కుగా బైటకు ఉచ్చరించబడినప్పుడు సర్పాకారకుండలినికి వ్యతిరేకమైన నకుల లేదా ముంగిసవలే పరివర్తనము చెందును.



మాతంగీదేవీ మహావిద్యా యంత్రం


ఇంద్రునికి బృహస్పతి మంత్రియైనట్లు రాజరాజేశ్వరీదేవికి మాతంగీదేవి మంత్రిణియై రాజమాతంగిగా, రాజశ్యామలగా, సర్వ వశంకరిగా విరాజిల్లుతోంది.

ఈమె మంత్రం :

'ఓం హ్రీం ఐం శ్రీం నమో భగవతి ఉచ్ఛిష్ట చండాలి
శ్రీ మాతంగేశ్వరీ సర్వజనవశంకరీ స్వాహా '

❖

## దశమహావిద్యలలో దశమదేవత 'కమలాత్మికా'



ఈమెయే ఆద్యలక్ష్మి, గజలక్ష్మి, ఐశ్వర్యలక్ష్మి. శ్రీ సూక్తంలో 'దేవీం మాతరం శ్రియం వాసయమే కులే' అని క్షీర సముద్ర రాజ తనయా అని కీర్తింప బడిన దీతల్లి. ఈమెయే సృష్టిగా వికసించిన ఐశ్వర్యరూపిణి. ఈమెయే వెలుగుల్ని లేదా ప్రకాశాన్ని వెదజల్లే సౌమ్యరాశి. స్వామి వివేకానందులు ఈమెను *Embodiments of positive thoughts and deeds* అని పొగడినాడు.

త్రిపురసుందరీదేవి భర్త శాంతమునకు, శివమునకు, భద్రమునకు సంకేతమైన శివకామేశ్వరుడు. కమలాత్మికాదేవి భర్త సకలచరాచర సృష్టికి స్థితికర్తయైన విష్ణు మూర్తి.


ఈమె రూపము ఈ క్రింది విధంగా వర్ణింపబడింది.

కాంత్యా కాంచన సన్నిభాం హిమగిరిప్రఖ్యైః చతుర్భిర్ గజైః
హస్తోత్ క్షి సహిరణ్మయామృత ఘటై రాసించమానాం శ్రియమ్ |
ఛిభ్రాణా వరమబ్జయుగ్మ మభయం హస్తైః కిరీటోజ్జ్వలాం
క్షౌమాబద్ధ నితంబబింబ లలితాం వన్దేఅర విందస్థితామ్ ||

- *ఈమె పద్మాధినేత్రి, పద్మప్రియ, పద్మిని, పద్మహస్త, పద్మాలయ, పద్మదలాయతాక్షి. ఈమె పద్మంపై కూర్చుండి తన రెండు చేతులతో రెండు పద్మములను ధరిస్తుంది. మిగిలిన రెండు చేతులతో వరదాభయ ముద్రలను ప్రదర్శిస్తుంది . తెల్లని పట్టు వస్త్రాలను ధరించి బంగారు ఛాయతో మెరిసిపోతూ దర్శన మిస్తుంది. ఈమెను నిరంతరముగా నాలుగు తెల్లని మంచు కొండల వంటి ఏనుగులు అమరత్వ జలాలతో నిండిన పూర్ణ కుంభాలతో స్నానాభిషిక్తురాలినిగా చేస్తూ ఉంటాయి.*

కమలాత్మిక ధూమావతి యొక్క ప్రతిలోమ శక్తి ధూమావతిని సృష్టికి పూర్వపు శక్తి యన్నచో కమాలత్మికను సృష్టికి స్థితిని కల్పించు మహద్వైశ్వర్యశక్తి యనవచ్చును.

లక్ష్మీదేవికి వలె కమలత్మికా దేవి యొక్క బీజమంత్రం కూడా అత్యంత శుభప్రదమైన 'శ్రీం' బీజమే. ఈ బీజ మంత్రము సమృద్ధికి, శోభకు, అభివృద్ధికి త్యాగానికి ఆశ్రయానికి ప్రతీక.



చివరగా - కొందరు కాళీ మహావిద్యను వామాచార విధానములోను త్రిపురసుందరీ మహావిద్యను దక్షిణాచార విధానములోను ఉపాసింపవలెనను భావముతో నున్నారు. కాని ఇది సరియైనది కాదు. ఉపాసనా విధానము సాధకునకు సంబంధించిన విషయముకాని మహావిద్యాదేవతలకు సంబంధించిన విషయముకాదని గమనించవలెను. అందువలన ఈ మహావిద్యల ఉపాసనను దక్షిణాచారములో గాని, వామాచారములో గాని కొనసాగింపవచ్చును. ఏది ఎట్లున్నను గురుసంప్రదాయమునే ప్రధానముగా పాటించి సాధనను కొనసాగించుట శ్రేయస్కరము.

❖

**కమలాత్మికా మహావిద్యా యంత్రం**

**(సమాప్తం)**

ఓం గురుభ్యో నమః

# కూచిపూడి నాట్యము

*రచన: వెంకట రమణ కరణం C*

M.A (Dance) ఫౌండర్ డైరెక్టర్ Mayura Academy

తెలుగువారి సంగీత, నృత్య, నాటక, సంప్రదాయములు అతి ప్రాచీనమైనవి. శాస్త్రీయ నృత్యం రెండు విధములుగా విభాజింపబడినది. 1. నట్టువ మేళము 2. నాట్యమేళము.

నట్టువ మేళము ప్రదానముగా దేవదాసి సంప్రదాయం, రాజనర్తకి సంప్రదాయం మరియు ఆరాధన నృత్య సంబంధించినది. ఇది ప్రధానముగా స్త్రీలు ఒంటరిగా చేయునది. నాట్య మేళము ప్రధానముగా మగవారు మాత్రమే చేయునది. కూచిపూడి వారి భామాకలాపము, కధాప్రధానమైన నృత్యనాటకములు. భగవంతుని సంభందించిన పూజ నృత్యములు నాట్య మేళమునకు సంబంధించినది.

పాల్కురికి సోమనధుడు "పండితారాధ్య చరిత్ర" "బసవ పురాణం" గ్రంధాలలో మార్గి, దేశీయ నృత్యాలు ప్రజలకు ఆనందాన్నిస్తున్నాయి అని తెలిపినారు. దీని వలన మనకు 12, 13 శతాబ్దములలో నాట్య కళ వృద్ధిపొందినది అని తెలియుచున్నది. విజయనగరంలో, వీధి నాటక ప్రదర్శన క్రి.శ. 1443 లో రాయభారిగ వచ్చిన " అబ్దుల్ రజాక్" చూసినట్లుగా, " ఇలియట్స్-ఇండియా" అను గ్రంధము వలన తెలుయుచున్నది.

క్రి.శ. 1505 ప్రాంతములో, వీరనరసింహ రాయలు విజయనగరము పాలించినారు. వారి సమక్షములో కూచిపూడి వారు "కేళిక" ప్రదర్శించి సమ్మెట గురువా రాజు అను సామంత రాజు చేయు దారుణ కృత్యములను వీర నరసింహ రాయలవారి దృష్టికి తెచ్చినట్లుగను, సమ్మెట గురవరాజును శిక్షింపచేయినట్లుగాను, మాచుపల్లె కైఫియత్ నందు తెలేయచున్నది. దీనినిబట్టి 1505 నాటికే కూచిపూడివారు భరత విద్యావేత్తలుగా ప్రసిధి చెందినట్లు తెలుస్తోంది.

క్రి.శ. 1700 – 1750 ప్రాంతములు రాయలసీమలోగల "బనగానపల్లి" నవాబుగారు కూచిపూడి కళాకారులను పిలిపించి, వారిలో కొందరికి "కూరుకొండ" వద్ద కొన్ని భూములు ధనము ఇచ్చి కర్నూలు జిల్లాలో వారిచే నాట్య ప్రదర్శనలు చేయించినట్టుగా తెలియచున్నది. అట్టివారిలో "చల్లావారు" ఒకరు వీరు వెలనాటి బ్రాహ్మణులు. అలా కొందరు కళాకారులు, తంజావూరు, కర్నూలు మండలాలలో వలసవెళ్ళి స్థిరపడినారు.

ఈవిధముగా కూచిపూడి నృత్యకళ నలుమూలల ప్రక్యాతి చెందుతున్న, వెలుగొందుచున్న, అతిప్రాచినమైనది, సంపూర్ణమైనది,సమగ్రమైనది, సర్వరసభరితమైనది.

(సశేషం – తరువాయి భాగము వచ్చే మాస పత్రికలో)

❖

## ఉగాది వేడుకలు - విదేశీ కళాకారులు



శ్రీమతి మధురపంతుల సీతా లక్ష్మి గారికి వివాహం మునుపు డాన్స్ వైపు ఆశక్తి ఉండేది వివాహం తరువాత ., ఆమె భర్త ,శ్రీ MG Prasad ) సూపరింటెండెంట్ ఇంజనీర్ ,ఎలక్ట్రికల్ & మెకానికల్ గారి ప్రోత్సాహంతో ఒక మంచి ('కూచిపూడి' కళాకారిణిగా గుర్తింపు పొందాలని ఎంతో కృషితోను మరియు గురువుల ఆశీస్సులతో ఒక ఆశయం గా పెట్టుకుని సాధించారు.

శ్రీమతి సీతా లక్ష్మి .దూరదర్శన్ లో ' B ' గ్రేడ్ కూచిపూడి నర్తకి మరియుతిరుపతి ,గుంటూరు , హైదరాబాద్ , న్యూ ఢిల్లీ, మైసూర్ , చెన్నై ,కుచిపూడిగ్రామంతాళ ,ళపాక గ్రామంముంబై లలో ఎన్నో ప్రద ,ఒరిస్సా ,ర్శనలు ఇచ్చారు.

శ్రీ వెంపటి రవి శంకర్ గారి సంగీత నృత్య దర్శకత్వంలో "నవ దుర్గ" బ్యాలెట్ లో "చంద్ర గంట" ప్రదర్శించడం ఈమె ప్రత్యేకత అలాగే . నాటక అకాడమీఅవార్డు గ్రహితలైన శ్రీ వేదాంతం వెంకట చలపతి గారి సంగీత నృత్య దర్శకత్వంలో "నరకాసుర వధ" బ్యాలెట్ లో 'లార్డ్ కృష్ణ" గా కూడా ఈమె ప్రదర్శించారు. ఇటీవల ఈమె శ్రీ వేదాంతం వెంకట చలపతి గారు ,శ్రీ వెంపటి రవి శంకర్ గారు మరియు శ్రీమతి ప్రభ రమేష్ )( డాన్సర్ & సినీ ఆర్టిస్ట్( లతో ప్రదర్శించడం ఆమె ప్రతిభకు నిదర్శనం.

వీరు మే 11, తమ బృందం తో వచ్చి తమ అధ్భుతమైన ,వ సంవత్సర వేడుకలలో20 వారు నిర్వహించిన STA లో 2013 ప్రదర్శనలతో సిడ్నీప్రేక్షకుల హృదయాలని ఆకట్టుకొన్నారు .

❖




# తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu School

**మీ పిల్లలకు తెలుగు నేర్చుకునే అవకాశం అందించండి.**

"తెలుగు నేర్చుదాం, తెలుగు మాట్లాడదాం."

### What is taught?

Course Curriculum is based on the *"outcomes based"* Model Program developed by The Association of Illawarra Community Languages Schools Inc. (AICLS).

### AIMS of Model Program

To foster in Telugu children enjoyment and appreciation of their cultural heritage and to maintain, enhance and develop their Telugu language skills.

### What is unique?

Course material is "custom developed" in Sydney to meet specific needs of local children. It includes vachakamulu (వాచకములు), workbooks, posters, games and more!

**తెలుగు వాచకాలు ప్రత్యేకంగా ఆస్ట్రేలియా తెలుగు పిల్లలకు వ్రాయబడ్డాయి!**

**You & your children are cordially invited to Telugu Schools Orientation Day**

Where: Eastwood Public School, Block F, Rowe St, EASTWOOD

When: 1-Feb-2015 10:30am–12:30 pm

**Contact:**


Mallikarjuna Rao Rachakonda
Coordinator, Telugu Schools
Telugu Association Inc., Sydney
P: 02 8819 2990; M: 0402 169 963
E: mallikr007@gmail.com


**School locations:**

Eastwood (Sun 10:30am to 12:30pm)
Holsworthy (Fri 5:15pm to 7:15pm)
Castle Hill (Sun (4:00pm-6:00pm)
Homebush (tba)

*Telugu School terms coincide with NSW school terms.*



# సంస్కృతం నేర్చుకుందాం – శాంతి మంత్రం

సేకరణ : నాగజ్యోతి లొల్ల

| | |
|---|---|
| *ॐ सह नाववतु ।*<br>*om saha nāvavatu* । | *Om. May he protect us together.* |
| *सह नौ भुनक्तु ।*<br>*saha nau bhunaktu* । | *May he nourish us together.* |
| *सह वीर्यं करवावहै ।*<br>*saha vīryam karavāvahai* । | *May we acquire the strength together.* |
| *तेजस्विनावधीतमस्तु ।*<br>*tejasvināvadhītam astu* । | *May our learning shine.* |
| *मा विद्विषावहै ।*<br>*ma vidvisavahai* । | *May we not quarrel.* |
| *ॐ शान्तिः शान्तिः शान्तिः ॥*<br>*om śāntiḥ śāntiḥ śāntiḥ* । | *Om. Peace, peace, peace.* |

| Sankrit word | English Transliteration | English Translation | Telugu Translation |
|---|---|---|---|
| *सह* | *saha* | *Together (both)* | కలిసి |
| *नौ* | *nau* | *Of us/our/we* | మమ్మల్ని |
| *नाववतु* | *Nāvavatu (nau+avatu); avatu=may he protect* | *May he protect/nurture (both of) us* | (దేవుడు) సంరక్షించు |
| *भुनक्तु* | *bhunaktu* | *May he nourish* | పోషించు |
| *वीर्यं* | *vīryam* | *strength (heroic effort)* | శక్తిని |
| *करवावहै* | *karavāvahai* | *May we acquire* | సమకూర్చుకోవాలి |
| *तेजस्विना* | *tejasvinā* | *Be lit by that inner glow (shine)* | ప్రకాశం |
| *आवधीतम* | *āvadhītam* | *Understood well (study/learning)* | అధ్యయనం |
| *अस्तु* | *astu* | *May it be* | కావాలి |
| *मा* | *mā* | *may (we) not* | చేయకూడదు |
| *विद्विषावहै* | *vidvisavahai* | *Quarrel (with each other)* | వైరం |
| *शान्तिः* | *śāntiḥ* | *peace* | శాంతి |

***Brief explanation:***

*At the beginning of a class, the teacher and students generally recite this peace invocation together. Both seek the Lord's blessings for study that is free of obstacles, such as poor memory, or the inability to concentrate or poor health. They also seek blessings for a conducive relationship, without which communication of any subject matter is difficult. Therefore, this prayer is important for both the teacher and the student.*


Rainbow
Dental Practice
• GAP FREE Check Up & Clean
• $99 Check Up & Clean for Kids below 12 years
02 8021 5285
Open 7days
Dr. Shalini Sunkara
Our Extensive Services
Children's Dental
Cosmetic Dental
Crowns / Veneers
Dentures
Extractions (Wisdom tooth)
Implants
Teeth Whitening
Emergencies
Our advanced techniques and materials can make a real difference.
Bulk Billed Dental*
Upto $1000 over 2 years Under the Child Dental Benefits Schedule
Rainbow Dental Practice
Shop 5 / 7 Murray Rose Avenue
Sydney Olympic Park, NSW – 2127
M: 02 8021 5285, E: info@rainbowdental.com.au
W: www.rainbowdental.com.au

# DEVELOP LEADERSHIP SKILLS

## To Successfully Manage Career and Develop Leadership Skills

This is a 100% Free Training Program which is aimed at those who are in their early years of working career and aspiring to achieve Leadership Positions. The Program is general in nature and not specific to any industry. We had participants in the past from various industries.

### Topics

- Holistic approach to Career and Life.
- Simple techniques to manage stress
- How to avoid stressful situations
- Corporate cultures and what is expected
- How to up skill to stay competitive
- Attitude to life and how it affects career
- How to differentiate ourselves
- Attending, Managing and conducting meetings
- Management methodologies, techniques and tools
- Communication and Interpersonal Skills
- Interview Techniques and Resume Preparation
- Managing interactions at work
- Career Management and progression, tools.
- The program will be based on Case Studies
- There will also be Guest Lectures

### Eligibility

- Open to all those who are aspiring to achieve leadership position and manage successful career progression.
- Open to people from all communities.
- Commitment to attend all the sessions is important as the seats are limited and we expect large number of interested candidates.
- If you are working in shifts or unable to attend on weekends, due to work or other commitments, this program may not be suitable to you.

### About the Coach, Anil Sapre

Anil Sapre, a retired Professional after a long career of 35+ years at various levels in large organisations such as Westpac, with a great knowledge and experience in training the individuals who want to develop their interpersonal skills, organisational issues, management methodologies etc.

### How to Apply

Please send your expression of interest to secretary@sydneytelugu.org by 15th March 2015. The first 15 eligible applications will be accepted for the training. For further information please contact Pran Juluru on 04 24 168 319 or email at secretary@sydneytelugu.org

**VENUE: REVESBY with a well-equipped conference facility**

---

**In total 9 of 3 hour Sessions on Sundays between 4 and 7.30PM**

---

**Starting from 12th April till 7th June**

---

**Guest Speakers & Case Studies**

---

**Audio Visual Presentations & Discussion based Approach**

---

**Free Event with maximum 15 participants**


nada
sagara the celestial music
AUSTRALIA
Celestial Meditation & Healing Music Concert
H.H Dr. Sri Ganapathy Sachchidananda Swamiji on Roland Synthesizer
accompanied by
Dr. L. Subramaniam - Violin | Suresh Vaidyanathan - Ghatam | Ramkumar Mishra - Tabla
06 APRIL 2015, 5:30 PM (Easter Monday)
VENUE: SYDNEY OPERA HOUSE
BUY TICKETS ONLINE NOW
WWW.YOGATUNES.COM.AU
DATTA YOGA CENTRE
AUSTRALIA
Other Programs:
3 Apr 2015: Special session of Datta Kriya Yoga - full day by Sri. A Raja Rao
Venue & time details: check website
4 Apr 2015: Morning - Sri Chakra Pooja & Karya Siddhi Hanuman Pooja
Evening - Bhajan Program by Pujya Sri Swamiji & Troupe
Venue: 107, Derby St, Sydney Bahai Centre, Silverwater, Sydney
Time: Pooja 9.30 am - 12.30pm | Bhajan: 6pm - 8 pm
email: dycaustralia@gmail.com | Phone: +61 412860760

# <u>నూతన జీవిత సభ్యులు</u>

**నూతన జీవిత సభ్యులకు స్వాగతం! సిడ్నీ తెలుగు అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ వారు నూతన జీవత సభ్యులకు  కృతజ్ఞతలు తెలుపుతూ స్వాగతం పలుకుతున్నారు.**

❖

# <u>మీ పలుకు</u>

**వాహిని సంపాదకవర్గం మీ అభిప్రయాలును గౌరవిస్తూ , వాహిని అభివృద్ధి కొరకై మీ సూచనలు సాధ్యమైనంత  వరకు అమలు పరచుటకై కృషిచేస్తుంది.**

| | |
|---|---|
| **శ్రీ దివాకర్ల సీతారామ శర్మ** **23/3/15**<br><br>"*Dear SriDevi, My special compliments for the excellent typing work done!* | **జయ రామచంద్ర మూర్తి** **2/3/2015**<br><br>**Thanks Sri, For your very prompt ACK's and hard work. You took the responsibility and revived vahini. It is very imp to have a community new letter/a monthly issue like this. We get to know what is happening around. Cover pages are attractive, foreward is very much appropriate for that monthly issue.....** |
| **మధు బైరెడ్డి** **3/2/2015**<br>*"The Vahini Feb issue cover page looks good and appropriate. Diwakarla uncle "Dasamaha vidyalu" is really good. He has got immense knowledge. I would like to see more of his contribution to Vahini regularly. Congratulations to all Vahini team and STA EC. Keep up the good work...."* | **విష్ణు మోహన్ రావ్ మనికొండ** **2/2/2015**<br>*"దశ మహా విద్యలు  : ఈ  దశ మహావిద్యల  గురించి  బహుశః  చాలామందికి  తెలియక పోవచ్చు.  దివాకర్ల  గారు  చాల  చక్కగా  విశదంగా  అందరికి  అర్ధమైయె  లాగ  రాసారు.  నిజంగానే  కావ్యకంట  వసిష్ట గణపతి  మహాముని  (నాయన)  మన  తెలుగు  వాడ వటం మనమంతా  గర్వించతగ్గ  విషయం  .  అలాగే  శ్రీధర  స్వామివారు  ప్రతిష్టించిన  దశ విద్యా దేవతలు మన ఆంధ్ర ప్రదేశ్   ముక్కామలలో ఉండటం మన అందరి అదృష్టం. మనందరికి   ఆ   దశమహా   విద్యల ఆసీర్వాదద్రుష్టం   అందుకోవటం   అతి సులువు. అంతటి  సౌభాగ్యంమన  వొక్క  ఆంధ్రులకె  దక్కింది......" .* |
| **మధు బైరెడ్డి**<br>*"Dear Vahini Team, I would like to congratulate you for the effort you made to revive the Vahini and thank you for accepting my contribution. I am sure there are a lot of Telugu language lovers will come forward to contribute for the future issues. Keep up the good work........"* | |


New Medical Centre
WESTMEAD
DOCTORS
Now OPEN!
Shop 6, Ground Floor,
Coles Westmead
We are open 7 days!
Bulk Billing
Male and Female GPs
Psychologist
Physio
Podiatrist
Dietitian
Specialists
Ph: 9687 4000